# 8వ అధ్యాయం

## 8.0 పర్యవేక్షణ యంత్రాంగం, వర్తింపు:

రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటీ:

### 8.1 రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటీ:

ఈ విధానం వర్తిస్తున్నట్టి అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన పునరావాస, సహాయ పథకం / ప్రణాళిక అమలు ప్రగతిని సమీక్షించి, పర్యవేక్షించడంకోసం రెవిన్యూ శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి మరియు సి.సి.ఎల్.ఎ. చైర్మన్‌గా ఉండే రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవిన్యూ శాఖ ఏర్పాటుచేయాలి. ఈ కమిటీ, అన్ని ప్రాజెక్టులలోని ఆర్ అండ్ ఆర్ పథకం / ప్రణాళిక అమలును సమీక్షించి, పర్యవేక్షించడం కోసం కనీసం మూడు నెలలకొకసారి సమావేశం కావాలి. ఈ కమిటీలో ఈ క్రింద చూపిన సభ్యులు లేదా సంయుక్త కార్యదర్శి హోదాకు తక్కువకాని హోదాగల ఆయన నామిని ఉంటారు.

1. ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మరియు సి.సి.ఎల్.ఎ. చైర్మన్.
2. పునరావాస సహాయ కమీషనరు మరియు ఎక్స్ అఫిషియో కార్యదర్శి ఐ అండ్ సి.ఎ.డి. కన్వీనరు.
3. రెవిన్యూ శాఖ, ముఖ్య కార్యదర్శి.
4. ప్రణాళికా శాఖ కార్యదర్శి.
5. సాంఘిక సంక్షేమ శాఖ, కార్యదర్శి.
6. గిరిజన సంక్షేమ శాఖ, కార్యదర్శి.
7. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ, కార్యదర్శి.
8. పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, కార్యదర్శి.
9. గృహ నిర్మాణ శాఖ, కార్యదర్శి.
10. విద్యాశాఖ, కార్యదర్శి.
11. వ్యవసాయ శాఖ, కార్యదర్శి.
12. మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్యదర్శి.
13. ఇంధన శాఖ, కార్యదర్శి.
14. న్యాయ శాఖ, కార్యదర్శి.
15. ఆర్థిక శాఖ, కార్యదర్శి.
16. రాష్ట్రస్థాయి ఎన్.జి.ఓ.
17. ఛీఫ్ ఇంజనీరు / ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్, ప్రత్యేక ఆహ్వానితుడు.
18. కార్యదర్శి, అవసర శాఖ[1]

---

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం. 184, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది. 09-09-2008 ద్వారా సవరణ.

8.2 **అమలుకు సంబంధించిన థర్డ్‌పార్టీ కంకరెంటు ఆడిటు:**

ఆర్ అండ్ ఆర్ ప్రణాళిక అమలుకు సంబంధించి థర్డ్‌పార్టీ కంకరెంటు ఆడిటు కోసం ప్రతి ప్రాజెక్టుకు ఒక యంత్రాంగాన్ని రాష్ట్రస్థాయి కమిటీ చైర్మను నియమించాలి. అట్టి కంకరెంటు ఆడిటుకు సంబంధించిన ఆడిటు నివేదికను ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి కమిటీ సమక్షంలో ఉంచాలి.

8.3 **ప్రాజెక్టుస్థాయి పర్యవేక్షణ కమిటీ:**

భూమిని సేకరిస్తున్నట్టి ప్రాజెక్టు పరిపాలనశాఖ, ప్రాజెక్టు ప్రధాన ప్రాంతం ఎవరి అధికార పరిధిలో ఉన్నదో ఆ జిల్లాకు చెందిన జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఉండే విధంగా ప్రాజెక్టు స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రాజెక్టు ప్రధాన ప్రాంతాలు ఒకటి కంటే ఎక్కువ జిల్లాలలో ఉన్నట్లయితే, ఈ పాలసీ వర్తించునట్టి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాజెక్టు స్థాయిలో పునరావాస సహాయ పథకం / ప్రణాళిక అమలు ప్రగతిని సమీక్షించి, పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్లలో అత్యంత సీనియర్ అయిన కలెక్టరు, కమిటీకి అధ్యక్షత వహించాలి. ఆర్ అండ్ ఆర్ ప్రణాళిక అమలును సమీక్షించి, పర్యవేక్షించడానికి కమిటీ కనీసం రెండు నెలలకు ఒకసారైనా సమావేశం కావాలి. కమిటీలో ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

1. జాయింట్ కలెక్టరు / ప్రాజెక్టు ఆఫీసర్, ఐ.టి.డి.ఏ., కన్వీనరు
2. ఆర్ అండ్ ఆర్ అధికారి - డివిజన్ యొక్క ఆర్.డి.ఓ / సబ్ కలెక్టరు.
3. భూ సేకరణ ఎస్.డి.సి. / ఆర్‌డిఓ / సబ్ కలెక్టరు.
4. డి ఆర్ డి ఎ ప్రాజెక్టు అధికారి.
5. జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
6. జిల్లా పంచాయితీ అధికారి.
7. జిల్లా విద్యాధికారి.
8. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి.
9. డి.ఐ.ఎస్.సి.ఓ.ఎం. జిల్లా స్థాయి ప్రతినిధి.
10. సూపరింటెండింగ్ ఇంజనీరు ఆర్.డబ్ల్యు.ఎస్. పంచాయితీరాజ్ శాఖ.
11. పి.ఎ.పి.ల నుండి ముగ్గురు సభ్యులు కనీసం వారిలో ఒక మహిళ ఉండాలి.
12. స్థానిక ఎన్.జి.ఓ. నుండి ఒక సభ్యుడు.
13. సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రాజెక్టు సైట్.
14. సూపరింటెండింగ్ ఇంజనీరు, పంచాయితీరాజ్.
15. సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి.
16. ఎక్సిక్యూటివ్ ఇంజనీరు, సాంఘిక సంక్షేమ శాఖ. [1]

## వర్తింపు విధానం:

వర్తింపు:

8.4 **ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు, ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల యొక్క పునరావాస, సహాయ ప్రాజెక్టు విధానం (పి.ఆర్.ఆర్-2005) ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమలులోకి వస్తుంది.**

8.5 ఈ విధానం వర్తించే ప్రాజెక్టులకు, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.98, నీటిపారుదల (ప్రాజెక్టు విభాగం) శాఖ, తేది.15-04-1986 మరియు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.64, సాంఘిక సంక్షేమం (టి) శాఖ, తేది.18-04-1990 లేక ఈ విషయంలో ఇతర శాఖలు జారీ చేసిన ఏవేని ఇతర ఉత్తర్వులలోని నిబంధనలు, ఈ విధానం అమలులోకి వచ్చే తేదీ నుండి రద్దవుతాయి.

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.101, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.24-08-2009 ద్వారా సవరణ.